

# నేటినుంచి 'నో హెల్మెట్... నో పెట్రోల్'

**ప్రజాశక్తి - తిరుపతి సిటి**

ప్రాణాలను కాపాడే హెల్మెట్ నేడు ఫ్యాషన్ అయిపోయింది.. జిల్లాలో హెల్మెట్లు పెట్టుకోకుండానే యువత రయ్‌రయ్ మంటూ ద్విచక్రవాహనాల్లో స్టంట్లు చేస్తూ కనిపిస్తున్నారు. బొక్కబోర్లా పడినా బుద్ధిరాని పరిస్థితి. ఈ నేపథ్యంలో పోలీసు శాఖ ఎస్‌పి ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు సోమవారం నుంచి 'నో హెల్మెట్.. నో పెట్రోల్' కార్యక్రమాన్ని చేపట్టింది. శ్రీకాళహస్తి పోలీసు వారు వినూత్నరీతిలో హెల్మెట్ అవగాహన చేపట్టారు. వాహనదారులక చాక్లెట్లు అందించి అభినందిస్తూ స్వాగతం పలికారు. సానుకూల దృక్పథంతో హెల్మెట్ ప్రాధాన్యతను తెలియజేస్తున్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, ప్రాణభద్రతను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



చాక్లెట్ తీసుకో..హెల్మెట్ పెట్టుకో...

# అదనపు అంతస్తు ఉందా..? ఆమ్యామ్యాలతో సరి...!



## బిపిఎస్-2025తో అందినకాడికి.. రూరల్ డికెటి భూముల్లో ఇదీ సంగతి

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)**

అదనపు అంతస్తులు నిర్మించుకుంటున్నారా.... అయితే అనుమతులు ఉన్నాయా.... డీకేటి ల్యాండ్ ఆ.... పంచాయతీ నుండి అనుమతులు తీసుకున్నారా.... తీసుకోకపోతే ఆఫీసుకు రండి... అక్కడ ఏమి జరుగుతుందో తెలియదు కానీ అనుమతులు లేని నిర్మాణాలు కొనసాగిపోతాయి. పంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శి ద్వారా ఇచ్చే జీ ప్లస్ 2 కాకుండా అదనపు అంతస్తులకు. రిజిస్ట్రేషన్ కలిగిన భూమి అయితే తుడా అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. డీకేటి భూమిలో కట్టుకుంటున్నట్లయితే పంచాయతీకి డబ్బులు చెల్లించాలని చెబుతున్న పరిస్థితి. తీరా ఎవరైతే అదనపు అంతస్తులు నిర్మించుకుంటారో వారు ఇచ్చిన నగదుకు కాకుండా తక్కువ నగదుకు 'గిఫ్ట్' పంచాయతీకి ఇచ్చినట్లుగా రసీదు ఇస్తున్నారు. అభ్యంతరం ఉండి ప్రభుత్వం భూమిలో కట్టుకున్న నిర్మాణమైతేనే గిఫ్ట్ కింద పంచాయతీ డబ్బులు వసూలు చేసుకోవచ్చు. కానీ ఒక హ్యాబిటేషన్‌గా రూపాంతరం చెంది, ప్రభుత్వం ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించబడ్డ ప్రాంతంలో అదనపు అంతస్తుల నిర్మాణాలకు సంబంధించి గిఫ్ట్ వసూళ్లు చేయడం గమనించాల్సిన అంశం. ఎలాగైనా నిర్మాణం పూర్తి చేసుకోవాలి కాబట్టి నిర్మాణదారుడు పంచాయతీ కార్యాలయంలో జరిగే ఈ తంతు పట్ల మౌనంగా ఉండిపోతున్నారు.

ఇదంతా ఎక్కడ అనుకుంటున్నారా... మంగళం పరిధిలో ఉన్న గ్రామపంచాయతీలలో ఈ తంతు సాగుతోంది. ఇటీవల గడిచిన రెండు నెలల కాలంలో ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీలో ఉన్న నారా చంద్రబాబునాయుడు కాలనీ, బిటిఆర్ పురం, మంగళం క్వార్టర్స్, సప్తగిరి కాలనీ ఇలా అనేక హ్యాబిటెషన్లలో గుట్టుచప్పుడు కాకుండా ఈ ప్రక్రియ జరుగుతుండడం... అందరూ ఒక్కటయ్యారని ప్రజలే విమర్శలు చేయడం గమనించాల్సిన అంశం. జరుగుతున్న ఈ తంతుపై ఆధారాలతో త్వరలో ఎమ్మెల్యే పులివర్తి నాని ముందుకు పార్టీ నేతలు వెళ్ళనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**సాధారణంగా....**

గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ భూములు, డికేటి భూములలో పంచాయతీ పరిధిలో జి ప్లస్ 2 వరకు మాత్రమే పంచాయతీ కార్యదర్శి అనుమతులు మంజూరు చేస్తారు. ఇందుకు సంబంధించిన ధ్రువపత్రాలను అన్నింటినీ పరిశీలించి తరువాత అనుమతులు ప్రక్రియ కొనసాగుతుంది. కానీ ఇందుకు విరుద్ధంగా అధికార పార్టీ నాయకులు, అధికారులు కుమ్మక్కై ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నట్లు స్థానికంగా తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

**గ్రామీణ ప్రాంతాలకు ప్రభుత్వం నుండి.....**

గ్రామీణ ప్రాంతాలలో డీకేటి భూములలో పంచాయితీ నుండి పొందే జి ప్లస్ 2 కాకుండా అదనంగా నిర్మించే అదనపు అంతస్తుకు నిర్మాణం కొనసాగించడానికి ఎక్కడ అనుమతులు లేవు. గ్రామీణ ప్రాంతంలోని రిజిస్ట్రేషన్ భూములు, పట్టణాభివద్ధి సంస్థ నుండి అనుమతి పొందిన అప్రూవల్ లేఅవుట్ లలో పంచాయతీ అప్రూవల్ తో పాటుగా పట్టణాభివద్ధి సంస్థ అనుమతులతో నిర్మాణం చేయడానికి వీలు అవుతుంది. పంచాయతీ పరిధిలో డీకేటి భూములలో జి ప్లస్ 2 మించి కడుతుంటే సంబంధిత పంచాయతీ కార్యదర్శి అడ్డుకొని, సదరు నిర్మాణదారుడికి నోటీసులు జారీ చేస్తూ, నిర్మాణానికి వినియోగించే వస్తు సామాగ్రిని తరలింపు చేయాల్సిన ప్రక్రియ చేయాల్సి ఉంటుంది.

**బిపిఎస్-2025 ఎంపయుడిలలో మాత్రమే.....**

రాష్ట్ర ప్రభుత్వం గత నవంబర్ 12వ తేదీ నగరపాలక సంస్థ పరిధిలో గతంలో నిర్మించబడ్డ ఇల్లు (అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలంలో) వాటికి బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ వర్తింప చేస్తూ సదరు నిర్మాణాలకు సంబంధించి చట్టబద్ధతను తీసుకురావాలని నిర్ణయించి జీవో నెంబర్ 225ను విడుదల చేసింది. అయితే ఈ జీవోను అడ్డుపెట్టుకొని గ్రామీణ ప్రాంతాల్లో వర్తించదని తెలిసినా ఈ స్కీమును స్కాముగా మార్చేస్తున్నారు కొంతమంది ఘనులు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల్లో ఇల్లు కట్టుకొని నివాసం ఉన్న వారికి రెగ్యులరైజేషన్ స్కీమ్ విడుదల చేసింది. గతంలో. ప్రభుత్వం నిర్దేశించిన గజాల భూమికి ఉచితం. అంతకు మించితే తగిన రుసుములు చెల్లిస్తే రెగ్యులరైజ్ చేసే ప్రక్రియ గత టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగింది. ప్రస్తుతం 20 రోజులకు మునుపు రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పట్టాలు పొంది ఉండి రెగ్యులరైజేషన్ చేసుకోకపోతే రెగ్యులరైజ్ చేసుకోవడానికి కొత్త జీవోను విడుదల చేసినట్లు తెలిసింది. అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిలో నివాసాలు ఉన్న వారికి ప్రభుత్వం నుండి రెగ్యులరైజేషన్ జీవో రావాల్సి ఉంది.



గంజాయి మూకల చేతిలో బలైన ప్రజానాట్యమండలి కళాకారులు, మాజీ డివైఎఫ్ఐ నాయకులు పెంచలయ్య కుటుంబానికి ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభ సందర్భంగా రూ.50వేల ఆర్థిక సాయం

# ఏచూరి వారసత్వంతో ఉద్యమాలు

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు సక్సెస్ 68 మందితో నూతన కమిటి ఎన్నిక

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో**

ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలు తిరుపతినగరంలో మూడు రోజుల పాటు స్ఫూర్తిదాయకంగా జరిగాయి. ఆదివారం నూతన కమిటి నాయకత్వం ఎన్నికతో మహాసభ ముగిసింది. క్యాడర్‌కు అత్యంత ఉత్సాహాన్ని ఇచ్చాయని, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి.రామ్మోహన్, కె.ప్రసన్నకుమార్ చెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అన్నారు. భగత్‌సింగ్, ఏచూరి ఉద్యమ వారసత్వాన్ని నూతన నాయకత్వం ముందుకు తీసుకెళ్లాలన్నారు. విద్యార్థి ఉద్యమమే పోరాటాల పటిష్టతకు పునాది అన్నారు. తిరుపతి వేదికగా మూడు రోజుల పాటు చర్చించి, రూపకల్పన చేసిన తీర్మానాలను భవిష్యత్ ఉద్యమాల్లో సఫలీకృతమవ్వాలన్నారు. మహాసభల విజయవంతానికి చేదోడువాదోడుగా నిలిచిన, ఆర్థికంగా సాయబడిన అందరికీ వేదికపైనుంచి ధన్యవాదాలు తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు వీరసైనికుల్లా మహాసభల విజయవంతానికి కష్టపడ్డారని అభినందనలు తెలిపారు.

**రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భగత్‌రవి**



ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భగత్‌రవి ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా పి.రామ్మోహన్, కె.ప్రసన్నకుమార్ ఎన్నిక కాగా ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి భగత్‌రవి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

# అట్టహాసంగా ఇంటర్ ఐఐటి స్పోర్ట్స్ మీట్





ఆకట్టుకున్న కంటెంజెంట్ల మార్చ్‌ఫాస్ట్



ఆరంభసూచకం..

**ప్రజాశక్తి - ఏర్పేడు (తిరుపతి జిల్లా)**

తిరుపతి ఐఐటి స్పోర్ట్స్ మీట్ ప్రధాన మైదానంలో ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యింది. ఈ వేడుకల్లో ఐఐటీ తిరుపతి హోస్ట్‌గా ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ మద్రాస్ సహకారంతో ఇంటర్ ఐఐటీ స్పోర్ట్స్ మీట్ 2025ను నిర్వహించింది. ప్రార్థనా గీతంతో పాటు స్వాగత కార్యక్రమం అనంతరం ఇంటర్ ఐఐటీ పతాకం ఎగురవేశారు. దేశ నలుమూలల నుంచి 23 ఐఐటిల నుంచి వచ్చిన కంటింజెంట్ల మార్చ్‌ఫాస్ట్ అందరినీ ఆకట్టుకుంది. అనంతరం వెరిటాస్ సైనిక్ స్కూల్ బ్యాండ్ దేశభక్తి సంగీత ప్రదర్శన చేసింది.

మశాల్ (టార్చ్) వెలిగించడం, దీపప్రజ్వలన కార్యం ఐఐటీ తిరుపతి స్పోర్ట్స్ సెక్రటరీ పవన్ చేత నిర్వహించారు. అనంతరం ప్రమాణ స్వీకారం జరిగింది. ఇందులో ఐఐటీ తిరుపతి తరపున ప్రతినిధి నేతత్వం వహించగా, అన్ని కంటిజెంట్లు సమైక్యంగా పునరావతం చేశారు. ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కె. ఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ ఇంటర్ ఐఐటీ క్రీడలు విద్యకు మించి వ్యక్తిత్వం, జట్టు స్ఫూర్తి, సహనం, నాయకత్వంను పెంపొందిస్తాయని అన్నారు. ఐఐటీ తిరుపతి, ఐఐటీ మద్రాస్, ఐఐటీ హైదరాబాద్ కలిసి 58వ ఇంటర్ ఐఐటీ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం ద్వారా సంస్థ యొక్క అభివద్ధి చెందుతున్న క్రీడా సంస్కృతి, మౌలిక సదుపాయాలను దేశానికి పరిచయం చేసే గొప్ప అవకాశం అని పేర్కొన్నారు.

**ఐఐటి విద్యార్థులు క్రీడారంగంలో భాగస్వామ్యం కావాలి : సతీష్ శివలింగం**

ముఖ్య అతిథిగా విచ్చేసిన ఒలింపియన్, అర్జున అవార్డు గ్రహీత సతీష్ శివలింగం తన ప్రసంగంలో భారతదేశం బహుక్రీడా దేశంగా ఎదుగుతున్న తీరు గురించి ప్రసంశించారు. అలాగే ఖేలో ఇండియా వంటి కార్యక్రమాలు, తాజా జాతీయ క్రీడా విధానాలు యువతకు దేశవ్యాప్తంగా కొత్త అవకాశాలను చూపిస్తున్నాయని చెప్పారు. ఐఐటీ తిరుపతి, ఇతర భాగస్వామి ఐఐటీలలో అభివద్ధి చెందుతున్న ప్రపంచ స్థాయి క్రీడా సదుపాయాలను ఆయన అభినందించారు. మౌలిక సదుపాయాలు భవిష్యత్ ఛాంపియన్లను తయారు చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భారత క్రీడల భవిష్యత్ స్పోర్ట్స్ సైన్స్, డేటా అనలిటిక్స్, టెక్నాలజీ ఆధారంగా ముందుకు సాగుతుందని చెబుతూ, ఐఐటీ విద్యార్థులు కేవలం ఆటగాళ్లుగా కాకుండా ఆవిష్కర్తలు, ఇంజనీర్లు, వ్యాపారవేత్తలుగా క్రీడా రంగంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

అధికారిక కార్యక్రమం అనంతరం కర్రసాము, ఇతర నత్య ప్రదర్శనలతో కూడిన సంస్కతిక కార్యక్రమాలు జరిగాయి. చివరలో స్పోర్ట్స్ ఆఫీసర్ మార్చ్ పాస్ట్ పోటీ ఫలితాలను ప్రకటించారు. అందులో శ్రద్ధ, సమన్వయం, క్రమశిక్షణలో అత్యుత్తమంగా ఉన్న కంటిజెంట్లును గౌరవించారు. అనంతరం చదరంగం, టెన్నిస్ మరియు వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి.



సాంస్కృతిక కార్యక్రమాలు

# యూపీహెచ్‌సి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**ప్రజాశక్తి -తిరుపతి సిటీ**

యూపీహెచ్సీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింహాచలం డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా యు.పి.హెచ్.సి ఉద్యోగుల సమావేశం తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ జిల్లాలో 26 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద,మధ్యతరగతి ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న ఉద్యోగులుకు కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మెరుగైన వేతనాలు, సౌకర్యాలు కల్పించాలని, సుమారు రెండు దశాబ్దాలుగా యూపీహెచ్ సి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, మెరుగైన సౌకర్యాలు కల్పించకుండా, నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని, వేతనాలు తగ్గిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 357 ద్వారా అన్యాయం చేస్తున్నారని, హెచ్ ఆర్ పాలసీ/మినిమం టైం స్కేలు (ఎంటీఎస్) అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుబ్రమణ్యం మాట్లాడుతూ యుపిహెచ్‌సి ఉద్యోగులు అధిక పనిభారంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఐపిహెచ్‌సి ప్రకారం డిఎంఇ, ఎపివివిపి, డిపిమెచ్ఎఫ్‌డబ్ల్యూ, డిఎస్‌సి, ఆర్ఒఆర్ ప్రకారం నియమించబడి, విధులు నిర్వహిస్తున్నప్పటికీ వేతనాల్లో తీవ్ర వ్యత్యాసం ఉందన్నారు. ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ టీచర్స్ అండ్ వర్కర్స్ జేఏసి ఛైర్మన్ గండికోట నాగ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యుపిహెచ్‌సి ఉద్యోగులకు వార్షిక ఇంక్రిమెంట్స్, పర్ఫామెన్స్ ఇంక్రిమెంట్స్, ఉద్యోగ విరమణ సౌకర్యాలు, పరస్పర ఒప్పంద, స్పష్టమైన ఖాళీలలో బదిలీలు చేపట్టాలని, ఉద్యోగ విరమణ వయస్సు 62కు పెంచాలని డిమాండ్‌చేశారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యోగులంతా ఐక్యంగాపోరాటాలకు సిద్ధం కావాలన్నారు. రాష్ట్ర కన్వీనర్ రాజారత్నరాజు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పోరాట పటిమతో ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. నెల్లూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాయి తేజ, రూపేంద్ర. తిరుపతి జిల్లా యూపీహెచ్ సి ఉద్యోగ సంఘం నాయకులు ఏ.విజయ్ శేఖర్, యం.నాగముని నాయక్, కె.కష్ణారావు బి.కష్ణవేణి, యన్.హరిత, యస్. యాస్మిన్, జి.వసుధ, కె.కోదండ రెడ్డి, సాయి విగ్నేష్, కె. శ్రీనివాసులు, సి.రెడ్డి సుందర్ పాల్గొన్నారు




# 26న తిరుపతికి చంద్రబాబు రాక

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 26వ తేదీన తిరుపతికి రానున్నారు. వేదిక్ యూనివర్సిటీలో జరిగే జాతీయ వేద సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. తిరుపతి ఎస్‌పి సుబ్బరాయుడు హెలిప్యాడ్‌తో పాటు, సమావేశం నిర్వహించనున్న మీటింగ్ ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు అధికారులకు, వేదిక్ యూనివర్సిటీ అధికారులకు భద్రత, సమన్వయ అంశాలపై పలు కీలక సూచనలు చేసి, మార్గదర్శకాలను జారీ చేశారు. సిఎం పర్యటించనున్న మార్గాలను స్వయంగా పరిశీలించి, ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి రవి మనోహర్ ఆచారి (శాంతిభద్రతలు), డిఎస్‌పిలు వెంకట్ నారాయణ (ఎస్‌బి), భక్తవత్సలం, తిరుపతి చెంచుబాబు (నాయుడుపేట) పాల్గొన్నారు.

# తోపుడుబండ్ల వ్యాపారస్తులపై దాడులను అరికట్టాలి

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

తోపుడుబండ్ల వ్యాపారులపై ట్రాఫిక్ పోలీసులు చేస్తున్న దాడులను అరికట్టాలని, వారికి రక్షణ కల్పించాలని, నెలలో రెండు మూడుసార్లు పిటి కేసులు రాసి వేధించడం సరికాదని హాకర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బుజ్జి అన్నారు. చిరు వ్యాపారులపై దాడులు సరికాదన్నారు. చిరు వ్యాపారులపై కేసులను వెంటనే రద్దుచేయాలని డిఎస్‌పికి విన్నవించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుబ్రమణ్యం, యూనియన్ గౌరవాధ్యక్షులు కె.వేణుగోపాల్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో దాదాపు మూడువేల చిలుకు పైబడి తోపుడుబండ్లపై వ్యాపారాలు చేసుకుంటుంటే ట్రాఫిక్ పోలీసులు ఒకే నెలలో రెండు మూడుసార్లు ఫైన్లు రాసి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఒక్కసారి పిటికేసుకు 550 ఫైన్ రాస్తే, ఆ చిరు కార్మికుడు నెలలో ఎన్నిసార్లు రాస్తే అన్నిసార్లు జరిమానాతో పాటు, కోర్టుకు వెళ్లి ఉదయం నుంచి సాయంత్రం వరకూ పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొందన్నారు.

# నాణ్యమైన ఔషధాలకు 'మెగా'



**ప్రజాశక్తి - తిరుపతి సిటి**

నాణ్యత, మన్నికతో కూడిన ఔషధాలను 'మెగా మెడికల్స్' అందిస్తుందని మెగా మెడికల్స్ అండ్ సర్జికల్స్ అధినేతలు మహేశ్వర గుప్తా, ఎల్.సురేష్ తెలిపారు. స్థానిక ఎయిర్ బైపాస్‌రోడ్డులోని కోమలి కూడలి సమీపంలో సాగర్ హోండా ఎదురుగా ఉన్న మెగా మెడికల్స్ వారు 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఔషధాల విక్రయాల్లో మంచి అనుభవం గడించి, తిరుపతి వాసులకు స్వచ్ఛమైన ఔషధాలు, వైద్య పరికరాలు అందించాలనే ఉద్దేశంతో ఏడాది క్రితం తిరుపతి కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా, వివి మహల్ రోడ్డులో మెగా మెడికల్స్ స్థాపించామన్నారు. తమ షోరూం ప్రారంభించిన ఏడాది కాలంలోనే వినియోగదారుల మన్ననలను పొంది, లక్ష మంది వరకు మెంబర్‌షిప్ కార్డులను సైతం పొందారన్నారు. ప్రజలకు, వినియోగదారులకు మరింత సేవలు అందించాలనే ఉద్దేశంతో తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డులో మెగా మెడికల్స్ రెండో బ్రాంచిని ప్రారంభించామన్నారు. తాజాగా పద్మావతిపురంలో మరో బ్రాంచ్‌ను సోమవారం బర్డ్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ జి.జగదీష్ చేతులమీదుగా ప్రారంభించినట్లు వెల్లడించారు. ఆరోగ్యమే మహా భాగ్యం అనే సామెత సామాన్యుల నుంచి కోటీశ్వరుల వరకు అందిరికీ వర్తిస్తుందన్నారు. విద్యార్థి కావచ్చు, రాజకీయవేత్త కావచ్చు, వ్యాపారి కావచ్చు, చిన్న ఉద్యోగి కావచ్చు ఏ వత్తిలో ఉన్న సరే ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే అందుకు కావాల్సింది. మంచి ఆరోగ్యమని తెలిపారు. ఆరోగ్యం లేకుంటే ఏ వత్తిలోనూ రాణించలేరని పేర్కొన్నారు. ఏదైనా వ్యాధి వచ్చాక చికిత్స పొందే కంటే ముందే జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఆరోగ్యంపై ఎలాంటి సందేహాలు ఉన్నా ఆలస్యం చేయకుండా దగ్గరలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. వారి విలువైన సలహాలతో ఆరోగ్యకరమైన జీవనం గడపాలని ఆకాంక్షించారు. ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. వైద్యులు సలహాలు, సూచనలు మేరకు నాణ్యమైన మందులను రాజీలేకుండా పంపిణీ చేస్తున్నామని వివరించారు. తమ సంస్థ ద్వారా అనేక రకాల మందులు, అన్ని బ్రాండ్ల ఔషధాలు, ఆసుపత్రులకు సంబంధించిన అన్ని వైద్య పరికరాలు, సర్జికల్స్ వస్తువులు సరఫరా చేస్తున్నామని తెలిపారు. అన్ని రకాల నాణ్యమైన మందులను అందుబాటు లోకి తెచ్చామన్నారు. నిరుపేదలకు రాయితీలతో కూడిన మందులను అందిస్తున్నామని వెల్లడించారు. ఉచిత డోర్ డెలివరీ సౌకర్యం కల్పించామని, నగరంలో 5 కిలోమీటర్ల వరకు వినియోగ దారులు ఈ సౌలభ్యాన్ని పొందచ్చన్నారు. 24 గంటల పాటు 365 రోజులు తమ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. వివరాలకు 8142222949, 8142222905 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.




# మానసవీణకు మానవ హక్కుల అవార్డు

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి వాసి ఉడమలపాటి మానసవీణ రాయల్‌కు ప్రతిష్టాత్మక మానవ హక్కుల అవార్డు దక్కింది. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ జిల్లాలో ఆదివారం నిర్వహించిన ప్రపంచ మానవ హక్కుల దినోత్సవంలో మానసవీణకు 'భారత గౌరవ సామాజిక సేవ అవార్డు'ను అందజేశారు. మానవ హక్కుల పరిరక్షణలో మానసవీణ తనవంతు పాత్ర పోషించినందుకు గాను అవార్డును అందుకున్నారు. తన సేవలకు ఈ స్థాయి గుర్తింపు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆమెను పలువురు అభినందించారు.



## తిన్నెలపూడి పంచాయతీ అభివృద్ధికి కృషి



**ప్రజాశక్తి - కోట** :తిన్నెలపూడి పంచాయతీని అన్ని రకాలుగా బాధ్యతాయుతంగా అభివృద్ధి చేస్తానని టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు గుండవరం సుప్రాణెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తన తండ్రి రవీంద్ర రెడ్డి గతంలో టీడీపీలో రైతు రాష్ట్ర కార్యదర్శిగా ఉండి, తిన్నెలపూడి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేవారని గుర్తు చేశారు. ఆయన మరణానంతరం తను రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. పంచాయతీ పరిధిలో, ఎస్సీ కాలనీలో రోడ్లు సక్రమంగా లేకపోవడంతో గ్రావెల్ రోడ్లు వేస్తున్నామన్నారు. అదేవిధంగా పలు వీధులు అపరిశుభ్రంగా ఉండడంతో, శుభ్రం చేయించామన్నారు. తిన్నెలపూడి పంచాయతీ ప్రజల, పంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యం : టిడిపి



**ప్రజాశక్తి-ఏర్పేడు**: టిడిపిని బలోపేతం చేయడానికి మండల అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో బూత్, క్లస్టర్, యూనిట్, కేయస్ఎస్ మెంబర్స్, గ్రామ కమిటీలతో కందాడు పంచాయతీలో ఆదివారం టిడిపి నాయకులు సమావేశం నిర్వహించారు. నాయి బ్రాహ్మణ చైర్మన్ సదాశివం గ్రామాలలోని సమస్యలను లిఖితపూర్వకంగా అధిష్టానం వద్దకు తీసుకెళ్లి పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ రవినాయుడు, కేశినేని సుబ్రహ్మణ్యం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్మెట్ పెట్టు.. పెట్రోల్ పట్టు



**ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ**: మండలంలోని పెట్రోల్ బంక్ వద్ద ఆదివారం సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ వాహనదారులకు 'నో హెల్మెట్ నో పెట్రోల్' కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. వాహనదారులు లైసెన్స్, ఆర్ సి, ఇన్సూరెన్స్, పియుసి పత్రాలు కలిగి ఉండటం, ఎక్కువ మంది ద్విచక్రవాహనంపై ప్రయాణించకపోవడం వంటి నియమాల్ని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గురవయ్య, రమేష్, సురేష్, హరి పాల్గొన్నారు.



**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్**: పుత్తూరు పట్టణం, సబ్ డివిజన్ పరిధిలోని డిసెంబర్ 15 తర్వాత అన్ని పెట్రోల్ బంకుల్లో ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోసే సమయంలో, ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం తప్పనిసరని పుత్తూరు డిఎస్పి రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించని పక్షంలో పెట్రోల్ సరఫరా చేయవద్దని పెట్రోల్ బంక్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## నూతన పాలకమండలి ఏర్పాటు



**ప్రజాశక్తి - ఏర్పేడు** : ఆనందపల్లి శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానం గుడిమల్లంలో నూతన పాలకమండలి ఏర్పాటయింది. అలయ చైర్మన్గా బత్తల గిరిబాబు (గిరి నాయుడు), పాలకమండలి సభ్యులుగా బాబు, అరుణ, హంస, గీత, రాజ్ కుమార్, కిరణ్ కుమార్, రేవతి, నిరంజన్, ఉషాలు నియామకమయ్యారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఫణి రాజకుమార్, ఈవో రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



**ప్రజాశక్తి - క్యాంపస్** : ఆదాయం, ఆరోగ్యం, అభివృద్ధిని అందించే ప్రకృతి వ్యవసాయమని ఉత్తమ ప్రకృతి రైతు అవార్డు గ్రహీత ప్రభాత రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రీయ ఉచ్ఛతర శిక్షా అభియాన్ మంజూరు చేసిన రిసెర్చ్ ప్రాజెక్టులో భాగంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన విభాగం ఆధ్వర్యంలో సేంద్రియ, ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నీరజ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా మహిళలకు ఆదాయం, ఆరోగ్యం, పర్యావరణ సంరక్షణ లక్ష్యాలు సాధ్యమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ దుగ్గిరాలకు చెందిన మెంటర్ నాగమణి, బసిరెడ్డి, చెంచు లక్ష్మి మహిళలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పర్యావరణ సదస్సుకు మమత




**ప్రజాశక్తి - క్యాంపస్** : తిరుపతి, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ సైన్సెస్లో ఆచార్యులుగా డిఎం. మమత పనిచేస్తున్నారు. ఆమెకు 16,17 తేదీల్లో కెనడా, టొరంటోలో నిర్వహించే అంతర్జాతీయ పర్యావరణ సదస్సుకు ఆహ్వానం అందింది. ఆచార్య డిఎం.మమత తన పరిశోధన, బోధనా నైపుణ్యానికి గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా వీసి ఆచార్య ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.రజని, ఇతర ఆచార్యులు అభినందనలు తెలిపారు.

## విజ్ఞానంతోనే న్యాయవిద్యకు సార్ధకత



**ప్రజాశక్తి - క్యాంపస్**:వివిధ సాహిత్య, విజ్ఞాన గ్రంథాలను పఠించి ఆకళింపు చేసుకోవడం ద్వారా చదువుతున్న న్యాయశాస్త్ర విద్యను మరింత సార్ధకం చేసుకోవచ్చునని మద్రాస్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది జస్టిస్ దామా శేషాద్రినాయుడు పేర్కొన్నారు. తిరుపతి, డాక్టర్ అంబేడ్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్లో అవిష్కరణ, నైతికత, శ్రేష్టతలకు న్యాయశాస్త్రమే భావి దిక్సూచి అనే అంశంపై ఏర్పాటైన రెండు రోజుల జాతీయ సదస్సు ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ ఆర్. తిప్పారెడ్డి నేతృత్వంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో జస్టిస్ శేషాద్రినాయుడు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్, మెడికల్ వంటి వృత్తి లో ఉన్నవారికి ఉండే వెసులుబాటు న్యాయవాద వృత్తిని విద్యను అభ్యసించిన వారికి ఉండవన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ శేషాద్రి నాయుడును ఆ ఇన్స్టిట్యూట్ తరుపున డాక్టర్ తిప్పారెడ్డి, సతీమణి డాక్టర్ ఎ శారదమ్మ తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ విజార్ కె కృపాసాగర్, ఎస్ కె యూనివర్సిటీ న్యాయశాస్త్ర పూర్వ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్ వి పుల్లారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిజయ కుమార్ బెహ్రా , జాతీయ సదస్సు కన్వీనర్ డాక్టర్ అశ్విని పాల్గొన్నారు.

## రెవెన్యూ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం



**ప్రజాశక్తి - కోట** : ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, తిరుపతి జిల్లా గూడూరు యూనిట్ ఎన్నికలు ఆదివారం నియమావళి ప్రకారం విజయవంతంగా నిర్వహించారు. నోటిఫికేషన్ ప్రకారం స్వీకరించిన నామినేషన్లలో ఎటువంటి పోటీ లేకపోవడంతో, సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారని అధ్యక్షులు ఎ.మల్లికార్జున రావు తెలిపారు. అధ్యక్షుడు ఎ.మల్లికార్జున, కోట డిప్యూటీ తహశీల్దార్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.రామయ్య తహశీల్దార్, చిట్టమూరు, వైస్ ప్రెసిడెంట్ 1 సందీప్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్, డక్కిలి, వైస్ ప్రెసిడెంట్ -2 (మహిళ) సి. హెచ్.మధులత, డిప్యూటీ తహశీల్దార్, వైస్ ప్రెసిడెంట్-3 జి.శివ శంకర్ రాజు, జూనియర్ అసిస్టెంట్, కార్యదర్శి డి.అఖిల్ కుమార్, ఆర్.ఐ.వాకాడు, జాయింట్ సెక్రటరీ-1 - జి.వందన, ఆర్.ఐ.చిల్లకూరు, జాయింట్ సెక్రటరీ-2, ఓ.ఎస్ ఎ.వెదావతి, ఆఫీస్ సబార్డినేట్, జాయింట్ సెక్రటరీ -3-ఎన్.మహేష్, జూనియర్ సహాయకులు, ట్రెజరర్ కే.వి.ఎస్.చైతన్యరీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ గూడూరు,ఎగ్జిక్యూటివ్ సభ్యుడు-1 -ఎం.ప్రసాద్, జూనియర్ సహాయకులు, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు--2 -వై.ప్రసాద్, ఆర్.ఐ, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు-3 వి.శ్రీచక్ర, సీనియర్ సహాయకులు, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు-4 జే.సాయి కుమార్, జే. ఏ అండ్ సి.ఎ వాకాడు, అధ్యక్షపదవికి ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ఎ.మల్లికార్జున్, వారి టీమ్ను తిరుపతి జిల్లా అధ్యక్షులు సిద్దా.శివ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఎమ్.ఆశోక్ రెడ్డి, గోపినాథ్ రెడ్డి, జిల్లా సెక్రటరీ జిల్లా ట్రెజరర్ రూపేందర్, ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో సంఘ బలోపేతం కోసం నూతనంగా ఎన్నికైన ఈ కమిటీ సమిష్టిగా సేవ చేస్తుందనే ఆకాంక్ష వ్యక్తం చేశారు.కమిటీ మొత్తం సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయస్థాయి పోటీలలో విద్యానగర్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాశక్తి -కోట** : పల్నాడు జిల్లా, చిలకలూరిపేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్థంతి సందర్భంగా అంబేద్కర్ మెమోరియల్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కుంగ్ఫూ, కరాటే పోటీలు నిర్వహించారు. కరాటే మాస్టర్ హరి పర్యవేక్షణలో గూడూరు డివిజన్కు చెందిన వివిధ పాఠశాల విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. కోట మండలం, విద్యానగర్, శ్రీ విద్యా వికాస్ పాఠశాల, బాల భారతి పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. శ్రీ విద్యా వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు లో పదవ తరగతి చదువుతున్న ముప్పవరపు వెంకట లాస్య అక్షరలు కరాటే విభాగంలో జాతీయస్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు అందుకున్నారు. మిగిలిన విద్యార్థులు తృతీయ, కన్సోలేషన్ బహుమతులు సాధించారు. బాల భారతి పాఠశాల విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. మొమెంటోలు, షీల్డ్, ప్రశంసా పత్రం బహూకరించి ఆయా మాస్టర్లను సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ విద్యా వికాస్ పాఠశాల యాజమాన్య సభ్యులు, శ్రీ విద్యా వికాస్ సొసైటీ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ, కరాటే మాస్టర్ హరి విద్యార్థులను అభినందించారు.

## సరుకుల పంపిణీలో తేడాలు సహించం



**ప్రజాశక్తి - నాయుడుపేట**: ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పౌష్టికాహార పంపిణీ బాధ్యతగా తీసుకుని పాఠశాలలకు అందించాలని, సరుకుల పంపిణీలలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఏఎంటి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పేర్కొన్నారు. నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో నిర్వహిస్తున్న పౌరసరఫరాల శాఖ గోడౌన్ను ఆదివారం ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రేషన్ షాపులకు, బడి పిల్లలకు, గర్భిణులకు, అంగన్వాడీ పాఠశాలలకు అందిస్తున్న సరుకులను తప్పనిసరిగా ఒకటో తారీకు అందివ్వాలన్నారు. నాణ్యత లోపాలు, తూనికల కొలతల్లో తేడాలు లేకుండా సరఫరా చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని అధికారులకు తెలిపారు.

## మన సంస్కృతి అవార్డుల ప్రదానోత్సవం

**ప్రజాశక్తి - తిరుపతి సిటీ**: భారతీయ సంస్కృతి మహోన్నతమైనదని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి పేర్కొన్నారు. మన సంస్కృతి ట్రస్ట్ వ్యవస్థాపకులు భాగంగా పర్యటించిన ఆడిటోరియంలో ఆదివారం జరిగిన మన సంస్కృతి అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలుగు, హిందీ ప్రతిభ పరీక్షల్లో విజేతలు ప్రతిభా పురస్కారాలు అందుకోవడం అభ్యుదయం అన్నారు. విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టనున్నాం. 26,27,28వ తేదీల్లో ప్రాచీన భారతీయ విజ్ఞాన సదస్సు నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు రానున్నారన్నారు. ఉయ్ సపోర్ట్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి తహసున్నీసా బేగం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కెవిఐ గ్రూప్ అధినేత బి.రూప్ కుమార్ రెడ్డి, మన సంస్కృతి సంస్థ డైరెక్టర్ డాక్టర్ షేక్ మస్తాన్, వే ఫౌండేషన్ అధినేత పైడి అంకయ్య, సమన్వయకర్తలు మహమూద్ అలీ, స్వాములు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా మార్పుపై జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం

**ప్రజాశక్తి - కోట** : గూడూరును జిల్లా కేంద్రంగా మార్చడం లేదా నెల్లూరులో కలపడం కోసం ఏర్పడిన గూడూరు జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం కోట, వాకాడు, చిట్టమూరు మండలాల ప్రజా, ఉద్యోగ, మీడియా, బ్రాహ్మణ, మైనార్టీ, రాజకీయ పార్టీ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కోట పట్టణ, రెడ్డి కళ్యాణమండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ జేఏసీకి అనుబంధంగా మూడు మండలాల జేఏసీ ఏర్పాటు చేయడం జరిగింది. కన్వీనర్గా పునబాక జనార్ధన్, కో కన్వీనర్గా డాక్టర్ ఉయ్యాల రామమోహనరావు, సెక్రటరీగా మీజూరు మాధవ్, జాయింట్ సెక్రెటరీగా పారా హేమంత్ కుమార్ శర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మీజూరు మల్లికార్జునరావు, కోశాధికారిగా జమ్మి ప్రసాద్లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోట, వాకాడు, చిట్టమూరు మండలాల నాయకులు పాల్గొన్నారు.

## సదాశివానికి గౌరవ డాక్టరేట్



**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్** :పుత్తూరు, వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్మన్ డాక్టర్ డి.సదాశివం విద్యా రంగంలో చేసిన విశిష్ట సేవలకు, గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ (జిహెచ్పియు) నుండి గౌరవ డాక్టరేట్ పొందారు. ఈ గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వర్చువల్ ఇన్స్టిట్యూట్గా (యుఎస్ఎ)లోని డెలావేర్ రాష్ట్రంలో విదేశాంగ కార్యదర్శి ద్వారా విలీనం చేసి నిర్వహించబడుతోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. సామాజిక బాధ్యతతో డాక్టర్ సదాశివం పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఆదర్శంగా నిలిచారు. ఆయన నాయకత్వంలో వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఈ ప్రాంతంలో ప్రైవేట్ విద్య ప్రమాణాలను గణనీయంగా బలోపేతం చేసింది. తిరుపతి జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ సదాశివం విద్యా సంస్థల అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, సామాజిక స్పృహను విద్యార్థుల్లో పెంపొందించడమే లక్ష్యంగా ఆయన చేపట్టిన కార్యక్రమాలు ప్రశంసనీయమని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. డాక్టర్ సదాశివానికి గౌరవ డాక్టరేట్ లభించడం వివేకానంద విద్యా సంస్థల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులకు గర్వకారణంగా నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా వివేకానంద విద్యా సంస్థల ఆధ్వర్యంలో హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## సాంకేతికతతో విద్యలో రాణించాలి



**ప్రజాశక్తి - సత్యవేడు:** ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాకేతికతలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు రాణించాలని ప్రఖ్యాత టాక్ షో ప్రయోక్త, సాహితీ వేత్త కిరణ్ ప్రభ విద్యార్థులకు సూచించారు. శనివారం సాయంత్రం శ్రీసిటీ సమీపంలోని, ఇరుగుళం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి జీవితానికి క్రమశిక్షణే పునాదని తెలిపారు. పట్టుదల, క్రమశిక్షణతో వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, దరలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. అమెరికాతో పోలిస్తే మన దేశ విద్యావిధానంపై విద్యార్థులు ప్రశ్నించగా, అమెరికాలో పుస్తకాలు, పరీక్షలు తక్కువని, సృజనాత్మకతకు ప్రాధాన్యత ఎక్కువని కిరణ్ ప్రభ తెలిపారు. ప్రస్తుతం మన విద్యావిధానంలోనూ ప్రమాణాలు బాగా పెరిగాయన్నారు. మాక్ అసెంబ్లీకి జిల్లా స్థాయిలో ఎంపికైన ఓ ఇరుగుళం స్కూల్ విద్యార్థినిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమాన్ని శ్రీసిటీ ఫౌండేషన్ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు ఏర్పాటు చేసింది. శ్రీసిటీ ఫౌండేషన్కు స్కూల్ ప్రదానోపాధ్యాయులు చినబాబు, ఇతర ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## అండర్ 12 ప్రాబబుల్స్కు నాలుగు జట్లు ఎంపిక

**ప్రజాశక్తి - తిరుపతి సిటీ:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇప్పటివరకు ఎప్పుడూ లేనివిధంగా తిరుపతి డివిజన్లో మొట్టమొదటిసారి టర్ఫ్ పిచ్లపై సెలక్షన్స్ నిర్వహించినట్లు చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్(సిడిసిఏ) అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, కార్యదర్శి సతీష్ యాదవ్ తెలిపారు. ఆదివారం స్థానిక కరకంబాడి రోడ్డులోని సీవీ క్రికెట్ అకాడమీలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 12 క్రికెట్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సెలక్షన్స్లో తిరుపతి డివిజన్ నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొనగా అందులో బ్యాటింగ్, బౌలింగ్, కీపింగ్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల నుంచి నాలుగు టీమ్లను ఎంపిక చేశారు. ఈ టీంలకు త్వరలో ప్రాక్టీస్ మ్యాచ్లు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇప్పటి వరకు ఎప్పుడు లేని విధంగా మొట్ట మొదటిసారిగా తిరుపతి డివిజన్లో టర్ఫ్ పిచ్లపై సెలక్షన్స్ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా మ్యాచ్లు టర్ఫ్ పిచ్లపై జరుగుతాయి కాబట్టి, ఈ సెలక్షన్స్ కూడా టర్ఫ్ పిచ్లపై నిర్వహించడం జరిగిందన్నారు. తద్వారా జిల్లా మ్యాచ్లలో క్రీడాకారులు మరింతగా రాణించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి అన్ని ఫార్మేట్లలో మహిళలు, పురుషుల జట్లు ఛాంపియన్లుగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు టర్ఫ్ పిచ్లను అందుబాటులోకి తీసుకురావడం వలన మరింతగా రాణించగలరని, తద్వారా ఉన్నత స్థాయి క్రికెట్ ఆడగలరని తెలిపారు. ఈ సెలక్షన్స్ ప్రక్రియలో ఎంపిక చేసిన నాలుగు జట్లకు త్వరలో ప్రాక్టీస్ మ్యాచ్లు నిర్వహించి ఒక జట్టు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా చిత్తూరు, మదనపల్లి డివిజన్లో ఎంపిక చేసిన జట్లకు మ్యాచులు నిర్వహించి చివరగా జిల్లా తుది జట్టును ఎంపిక చేయనున్నట్లు తెలియజేశారు. ఈ జట్టు ఏసిఏ ఆధ్వర్యంలో జరిగే డిస్ట్రిక్ మ్యాచ్లలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిసిఏ కోశాధికారి సి.జె శివప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ కుమార్, జాయింట్ సెక్రటరీ కోలాహరి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మురళి యాదవ్, ఎస్.రవి, వెంకట్ రమణ, దివాకర్,రాజేంద్ర ప్రసాద్ శర్మ, మార్కండేయులు, ప్రకాష్ నాయుడు, ఖాదర్ బాషా, సత్యశ్రీనివాసన్, నరసింహులు, కోచ్ చిన్నబాబు,కపిల్, నవీన్ ఉమామహేశ్వర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణతేజ దంతవైద్య కళాశాల స్నాతకోత్సం



**ప్రజాశక్తి - తిరుపతి సిటీ :** చదలవాడ కృష్ణ తేజ డెంటల్ కాలేజీలో 20వ గ్రాడ్యుయేషన్ డే (స్నాతకోత్సవం) కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. రేణిగుంట రోడ్డులోని కృష్ణతేజ విద్యా సంస్థల్లో జరిగిన కార్యక్రమానికి స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి. కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు నైతిక విలువలు, సేవాభావం, వృత్తిపరమైన నిబద్ధత ముందుకు సాగాలని సూచించారు. అనంతరం కళాశాల చైర్మన్ డాక్టర్ చదలవాడ కృష్ణమూర్తి, సివీఎస్ తేజా ట్రస్ట్ సభ్యులు సుమలత, కవిత, వరుణ్ సాయి, సాహితిలతో కలిసి కార్యక్రమానికి అధ్యక్షత వహించి పట్టభద్రులైన విద్యార్థులను అభినందించారు. 2021-2022 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీ పట్టాలు ప్రధానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ ఎన్. రవీంద్ర రెడ్డి వార్షిక అకాడమిక్ నివేదికను ప్రవేశపెట్టడంతో పాటు పట్టభద్రులైన విద్యార్థులతో వృత్తి నైతిక ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి తేజ చారిటీస్ ట్రస్టీస్ సుమలత కవిత, వరుణ్ సాయి, సాహితి, వైస్ ప్రిన్సిపల్, వరల్డ్ పేథాలజీ విభాగాధిపతి జి. శ్రీధర్ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**ప్రజాశక్తి - తిరుపతి సిటీ:** గ్రాండ్ ఎక్సల్ సర్ హోటల్లో యోహోవా షాలోమ్ ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో స్త్రీల క్రిస్మస్ ఆరాధన వేడుకలను బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు మాటలను దృఢంగా విశ్వసించి అక్కడికి వచ్చి నిరీక్షించిన వారు కేవలం స్త్రీలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంపద రావు, నీలా శామ్యూల్ రత్నం, కాపరి నల్లి మోహనరావు, వడ్లమూడి జోసఫ్ , ఇంజేటి మణి, యూత్ కమిటీ, స్త్రీల కమిటీ, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# క్రైం న్యూస్

## అడవుల్లో ప్రవేశించిన వ్యక్తులు అరెస్టు



**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** శేషాచలం అటవీ పరిధి, అన్నమయ్య జిల్లా, బాలపల్లి, కోడూరు మండలం మొగిలిపెంట అడవుల్లోకి అక్రమంగా ప్రవేశించిన ఇద్దరిద్దరు వ్యక్తులను శనివారం రాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి వారివద్ద నుంచి గొడ్డళ్లు, రంపాలు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ కె.అల్లీభాషా, ఏఆర్ఎస్ఐ బాల చెన్నయ్య బృందాలు స్థానిక ఎఫ్బీఓ సాయికృష్ణ, ఎఫ్బీఓ కె.విజయకష్ణలతో కలసి బాలపల్లి అటవీ రేంజ్ లోని కాంగిమడుగు ప్రాంతం, తిమ్మయ్యగుంట వద్ద కూంబింగ్ చేపట్టారని అధికారులు తెలిపారు. మోతుమంగల వద్దకు చేరుకోగా అక్కడ కొంతమంది వ్యక్తులు ఒకరి వెంట ఒకరు వెళుతూ కనిపించగా వారిని సమీపించి టాస్క్ ఫోర్స్ పోలీసులు చుట్టుముట్టే ప్రయత్నం చేయడంతో పారిపోవడానికి చూడగా ఇద్దరిని పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుబడ్డ వీరు తమిళనాడు జమునామత్తూరు జిల్లాకు చెందిన వారిగా గుర్తించామన్నారు. దీనిపై టాస్క్ ఫోర్స్ సీఐ ఎస్.ఖాదర్ బాషా, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ సీహెచ్ రఫీలు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

## ఆవును ఢీకొన్న కారు



**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్:**తిరుపతి-చెన్నై జాతీయ రహదారిపై, మొలగమూడి వద్ద రోడ్డు దాటుతున్న అవును కారు ఢీకొన్న ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆవు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు స్పందించి ఆవును రోడ్డు పక్కకు తప్పించారు. ఈ ఘటనను చూస్తూ అటుగా బైక్ వెళుతున్న వ్యక్తి సడన్ బ్రేక్ వేయడంతో పడిపోయి, గాయాల పాలయ్యాడు. అతను యూనివర్శిటీ ఉద్యోగి చలపతి అని స్థానికులు తెలిపారు. వైద్యం కోసం హైవే అంబులెన్స్లో తిరుపతి ఆసుపత్రికి తరలించారు.

## ప్రత్యేక తరగతుల తనిఖీ



**ప్రజాశక్తి - పాకాల:** పాకాల మండలం, మొగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను మండల విద్యాశాఖాధికారి బాబ్జి ఆదివారం తనిఖీ చేశారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు వనపర్తి వెంకట సిద్దులు, ఆంగ్ల బాషోపాధ్యయని ప్రబోధినిలు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి మొదటి స్లిప్ టెస్ట్లో విద్యార్థుల ప్రగతిని, లీప్ యాప్లో మార్కుల నమోదు, సి,డి గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ గురించి చర్చించారు. తదుపరి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమ ఉద్దేశ్యం, ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.

## ఘనంగా వాజ్పేయి విగ్రహావిష్కరణ




**ప్రజాశక్తి - రేణిగుంట:** అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సందర్భంగా ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం రేణిగుంట హైవే, మర్రిగుంట కూడలి వద్ద నిర్వహించిన అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, శ్రీకాళహస్తి శాసనభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, మాజీ ఎం.పి వరప్రసాద్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవేల నిర్మాణం, వందే భారత్ వంటి ఆధునిక రైళ్లను స్వదేశీంగానే తయారుచేసుకునే సామర్థ్యం డబుల్ ఇంజన్ సర్కార్తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, టిటిడి బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, హస్తకళల చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వసంతమ్మకు చెవిరెడ్డి హర్షిత్రెడ్డి నివాళి

**ప్రజాశక్తి - పాకాల:** పాకాల మండలం, దామలచెరువు పంచాయితీ, కొత్తపల్లి గ్రామానికి చెందిన వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్రెడ్డి మాతృమూర్తి వసంతమ్మ ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్రెడ్డి వారి ఇంటికి వెళ్లి వసంతమ్మ మృత దేహం వద్ద నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. నివాళులు అర్పించిన వారిలో పాకాల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనాయకులు కపిలేశ్వర్ రెడ్డి, రహీం భాయ్, ఇమ్రాన్, మనోహర్ రెడ్డి, రమేష్ రెడ్డి, సెమీవుల్లా, గణపతి రెడ్డి, రామూర్తి రెడ్డి, అల్తాఫ్ తదితరులు వున్నారు.

## కష్టపడిన వారికే గుర్తింపు : జనసేన

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్** :ఆంధ్రప్రదేశ్ హస్తకళల కార్పొరేషన్ ఛైర్మన్, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో హస్తకళల డెవలప్మెంట్ రాష్ట్ర డైరెక్టర్ డిఎస్ ప్రసాద్ను, జనసేన పార్టీ సీనియర్ నాయకులు, నగిరి నియోజకవర్గం, పుత్తూరు రూరల్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ గోపి రాయల్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి, కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు.



# ప్రణిత్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

**ప్రజాశక్తి - తిరుపతి సిటీ:** ఎడిఫై స్కూల్స్ డైరెక్టర్ ప్రణిత్ పౌండేషన్ చైర్మన్ పెనుమాదు ప్రణిత్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఉపాధ్యాయ నగర్ 9వ క్రాస్లో వున్న ప్రణిత్ పౌండేషన్ కార్యాలయంలో మహిళలకు 15 కుట్టు మిషన్లను, ప్రత్యేక ప్రతిభావంతులకు 3 ట్రై సైకిల్స్, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 5 మంది విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ చేశారు. ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా 2.5 లక్షల రూపాయల స్కాలర్ షిప్లు అందజేశారు. మరో వైపు ప్రణిత్ పౌండేషన్ ఆధ్వర్యంలో 2 లక్షల రూపాయల వ్యయంతో యస్వీ ఆయుర్వేదిక్ హస్పిటల్లో ఆర్వో ప్లాంట్ని ఏర్పాటు, తన ప్రత్యేక ప్రతిభా పాటవాలతో స్కేటింగ్లో సరికొత్త రికార్డు నెలకొల్పుతున్న అంధ విద్యార్థి హర్షవర్ధన్కు 50 వేల రూపాయలు ప్రోత్సాహకంగా అందించారు. పెనుమాదు ప్రణీత్ పుట్టినరోజు సందర్భంగా కూటమి నేతలు, అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు నరసింహ యాదవ్, శాప్ అధ్యక్షుడు రవినాయుడు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, గంగమ్మ గుడి ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, సత్యవేడు టిడిపి అధ్యక్షుడు శంకర్ రెడ్డి,



కోడూరు బాలసుబ్రహ్మణ్యం, ఆకుల సతీష్, చిన్నంగారి రమణ, దేవర మనోహర్ తదితరులు పాల్గొన్నారు.